సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం


సీఎం కేసీఆర్‌తో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్


కోహీర్: దిగ్వాల్‌లో సీఎం కేసీఆర్ రాకకు ఎదురుచూస్తున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : సీఎం కేసీఆర్ కాన్వాయ్‌కు జిల్లాలో బీఆర్‌ఎస్ శ్రేణులు సోమవారం ఘనంగా స్వాగతం పలికాయి.

- ఉదయం 11.16గంటలకు సంగారెడ్డి జిల్లా ముఖద్వారమైన లింగంపల్లి చౌరస్తాకు చేరుకుంది. జాతీయ రహదారిపై పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోడ్డు పక్కన ఉన్న బీఆర్‌ఎస్ శ్రేణులకు సీఎం కేసీఆర్ అభివాదం చేశారు.
- టీఎస్ హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్, జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ ఆధ్వర్యంలో సంగారెడ్డితో పాటు కంది మండల నాయకులు, కార్యకర్తలు భారీగా కంది చౌరస్తాకు చేరుకున్నారు. డీసీసీబీ వైస్‌చైర్మన్ పట్నం మాణిక్యం ఆధ్వర్యంలో కవలంపేట వద్ద బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు చేరుకొని సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికారు.
- సదాశివపేట పట్టణ పరిధిలోని వైజంక్షన్ బీఆర్‌ఎస్ శ్రేణులు జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు.
- కోహీర్ మండలంలోని కొత్తూర్(డి) గ్రామంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు భారీ కటౌట్లతో ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.
- సంగారెడ్డి జిల్లా జాతీయ రహదారి మీదుగా మహారాష్ట్రకు బయలుదేరిన సీఎం కేసీఆర్ మార్గమధ్యలో ఉన్న ఉమర్గా పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్న భోజనం చేశారు. భోజన ఏర్పాట్లను ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ పర్యవేక్షించారు. అనంతరం సీఎం కేసీఆర్ జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, భూపాల్‌రెడ్డి, క్రాంతికిరణ్, మహిపాల్‌రెడ్డి, టెక్స్‌టైల్స్ సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు జైపాల్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ సీఎంను కలిశారు.

క్లుప్తంగా

మళ్లీ బీఆర్‌ఎస్‌దే విజయం

రాష్ట్ర నాయకుడు నీలం మధు


సీఎంకు స్వాగతం పలికేందుకు వెళ్తున్న నీలం మధు, నాయకులు

పటాన్‌చెరు టౌన్: రాబోయే ఎన్నికల్లోమళ్లీ బీఆర్‌ఎస్‌దే విజయమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. సీఎం కేసీఆర్ మహారాష్ట్రలో నిర్వహించనున్న సభకు భారీ కాన్వాయ్‌తో వెళ్తున్న సందర్భంగా పటాన్‌చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్‌లో సోమవారం నీలం మధు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా దేశ రాజకీయాల్లో సీఎం కేసీఆర్ కీలక నేతగా తనదైన ముద్ర వేస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల చూపు బీఆర్‌ఎస్ వైపే ఉందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్‌కు అఖండ మెజార్టీని ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, ఎన్‌ఎంఆర్ యువసేన సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే సీసీ రోడ్డుకు బీటలు


రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీపీ రవీందర్‌గౌడ్

జిన్నారం(పటాన్‌చెరు): సీసీ రోడ్డు పనుల్లో అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవటంతోనే రోడ్డుకు బీటలు పడ్డాయని ఎంపీపీ రవీందర్‌గౌడ్ ఆరోపించారు. మండల పరిధిలోని నల్తూర్–కిష్టాయిపల్లి వరకు వేసిన బీటీ రోడ్డు పనులను సోమవారం ఎంపీపీ రవీందర్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు వేసిన రెండు నెలల్లోనే రోడ్డు బీటలు వారడం విచారకరమన్నారు. పనుల్లో అధికారులు నాణ్యతను పాటించకపోవటంతో ఈ పరిస్థితి ఏర్పడిందని వాపోయా రు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి బీట లు వారిన రోడ్డును సరిచేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆర్డీఓను కలిసిన రైతుసంఘం నాయకులు


ఆర్డీఓతో మాట్లాడుతున్న నాయకులు

సంగారెడ్డి టౌన్: భూ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మంజీరా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ రవీందర్‌రెడ్డిని కలసి రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, ధరణి, రెవెన్యూ సమస్యలను ఆర్డీఓకు వివరించారు. దీంతో స్పందించిన ఆర్డీఓ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చినట్టు రైతు సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రవీందర్, నాయకులు అశోక్ రాజ్‌పాటిల్, భరతప్ప, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

చంటిపిల్లలకు పాలిచ్చే గది ప్రారంభం


గదిని ప్రారంభిస్తున్న రజనీకృపాకర్

సదాశివపేట(సంగారెడ్డి): తల్లిని మించిన దైవం లేదని, ప్రతిఒక్కరూ తల్లిని గౌరవించాలని ఆర్యవైశ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పురం రజనీకృపాకర్ అన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సదాశివపేట ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్యవైశ్య సంఘం, జిల్లా అధ్యక్షుడు మాశెట్టి ప్రకాశం, పురం రజనీకృపాకర్, శ్రేయాన్, స్వనయా సౌజన్యంతో ఏర్పాటు చేసిన చంటి పిల్లలకు తల్లులు పాలిచ్చే గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్టాండుకు వచ్చి బస్సుల కోసం నిరీక్షించే పసిపిల్లల తల్లులకు ఇబ్బందులు కలగకుండా పిల్లలకు పాలిచ్చే గదిని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ గార్లపాటి సంతోష్‌కుమార్, అప్పరావు, భాస్కర్, శ్రీధర్, పట్టణ వాసవిక్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పాండురంగం, నాయకులు అశోక్, తాటికొండ రాజయ్య, కోడూరి అంజయ్య, భరత్, కిషన్, వినోద్, కంది కృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

వట్‌పల్లి(అందోల్): ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వని సంగమేశ్వర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి గ్రామంలో సోమవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్‌లను కించపరిచేవిధంగా మాట్లాడిన కౌశిక్‌రెడ్డిని వెంటనే ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షుడు మొరబోయిన కృష్ణ, నాయకులు గోవర్ధన్, రమేశ్, ప్రవీణ్,అంజనేయులు, మొగులయ్య, మచ్చేందర్, మహేష్, మాణయ్య తదితరులు పాల్గొన్నారు.

కిర్బీ పరిశ్రమలో ఎన్నికలు నిర్వహించాలి


కలెక్టరేట్ వద్ద మాట్లాడుతున్న మల్లికార్జున్

కొండాపూర్(సంగారెడ్డి): కిర్బీ పరిశ్రమలో ఎన్నికలు నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ కోరారు. ఈ మేరకు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం మల్లికార్జున్ మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించాలని 3 నోటీసులు కూడా పంపడం జరిగిందన్నారు. సోమవారం ఫైనల్ మీటింగ్ ఉంటే వాయిదా వేశారన్నారు. వాయిదాలు వేయకుండా పరిశ్రమలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎన్నికలు నిర్వహించాలని కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య, యూనియన్ నాయకులు వీఎస్ రాజు, తలారి శ్రీనివాస్, నాగప్రసాద్, శంకర్, లకన్, సుధాకర్, మల్లేష్, మహేశ్వర్‌రెడ్డి, రాములు, ప్రభు శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి డిమాండ్ చేశారు. సోమవారం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ విద్యాసంస్థలు ప్రారంభమై 14 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థలో మౌలిక వసతులు కల్పించకపోవడం విచారకరమన్నారు. అదేవిధంగా పుస్తకాలు, యూనిఫామ్ రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో విద్యను అభ్యసిస్తున్నారని వాపోయారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్, రమేష్ జిల్లా ఉపాధ్యక్షుడు రజనీకాంత్, సహాయ కార్యదర్శి సాక్షి, వాణి, రవి, నాయకులు అఖిల్, సతీష్, శ్రావణి, కవిత, అనిల్ విద్యార్థులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఆర్‌ఎం ప్రారంభం

సంగారెడ్డి టౌన్: రోడ్డు రవాణా సంస్థ డయల్ యువర్ ఆర్‌ఎం కార్యక్రమాన్ని సోమవారం సుదర్శన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గజ్వేల్ నుంచి సలీమ్ మాట్లాడుతూ గజ్వేల్ నుంచి భద్రాచలానికి వయా హైదరాబాద్, నిజామాబాద్, తూప్రాన్, రామాయణపేట్ మీదుగా సౌకర్యం కల్పించాలన్నారు. సదాశివపేట నుంచి వెంకటరెడ్డి మాట్లాడుతూ సదాశివపేట నుంచి లింగంపల్లి మీదుగా హైటెక్ సిటీకి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా ఎదుమైలారం నుంచి వీరయ్య మాట్లాడుతూ సంగారెడ్డి నుంచి ఉదయం పూట శంకర్‌పల్లికి బస్సు నడపాలన్నారు. నారాయణఖేడ్ నుంచి రాజు మాట్లాడుతూ బీదర్‌కు బస్సులను నడపాలన్నారు బస్వాపూర్ నుంచి విష్ణు మాట్లాడుతూ జోగిపేట నుంచి పోచారానికి ఉదయం సమయంలో బస్సు సౌకర్యం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పైన ఫిర్యాదులన్నింటికీ ఆర్‌ఎం స్పందిస్తూ త్వరలోనే ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నేడు రక్తదాన శిబిరం

సంగారెడ్డి టౌన్: ఆర్టీసీ డిపో పరిధిలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ ఉపేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు తెలంగాణలోని అన్ని డిపోలో రక్తదాన శిబిరాలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎంఈఓకు క్షమాపణ చెప్పాలి

వట్‌పల్లి(అందోల్): మండల విద్యాధికారి విధులకు ఆటంకపరచడమే కాకుండా అమర్యాదగా ప్రవర్తించడంపై జోగిపేట ఆక్స్‌ఫర్డ్ పాఠశాల యాజమాన్యం వెంటనే ఎంఈఓకు క్షమాపణలు చెప్పాలని పీఆర్‌టీయూ అందోల్ మండల అధ్యక్షుడు నరోత్తం ప్రధాన కార్యదర్శి రాజమల్లు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

దుర్గమ్మ జాతర ఏర్పాట్లపై సమావేశం


మాట్లాడుతున్న నిర్మలాజగ్గారెడ్డి

సంగారెడ్డి మున్సిపాలిటీ: సంగారెడ్డి పట్టణంలోని అతి ప్రాచీనమైన దుర్గమ్మ తల్లి జాతర ఏర్పాట్లపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణి నిర్మల మాట్లాడుతూ జాతరను జూలై 14వ తేదీన జాతర ప్రారంభించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

నేడు రక్తదాన శిబిరం

నారాయణఖేడ్: ఖేడ్ ఆర్టీసీ డిపోలో ఈ నెల 27న మంగళవారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆర్టీసీ డీఎం మల్లేశయ్య తెలిపారు. నారాయణఖేడ్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కళింగ కృష్ణకుమార్, మోర్గి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాలల అధ్యాపకులు హాజరు కానున్నట్టు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా డీఎం చేస్తున్న కృషిని ప్రిన్సిపాల్ కళింగ కృష్ణకుమార్ అభినందిస్తూ సన్మానించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జి పాండు పాల్గొన్నారు.

శ్రీశైల పీఠాధిపతులకు స్వాగతం

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డిలో నిర్వహిస్తున్న ఆది జగద్గురు పంచాచార్య యుగమానోత్సవం, మహాత్మా బసవేశ్వర జయంతిలో పాల్గొనేందుకు 1008 జగద్గురు సిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వాములు విచ్చేయుచున్న సందర్భంగా సోమవారం శంషాబాద్ విమానాశ్రయంలో వీరశైవ లింగాయత్ నాయకులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో బస్వరాజ్ న్యాయవాది, శివచంద్రపాటిల్, సిద్దేశ్వర్ సులుగంటి, నాయికోటి రామప్ప, సంతోష్ పాటిల్ పెద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చాలి

సంగారెడ్డి టౌన్ : దేశాన్ని మాదక ద్రవ్యాల రహితంగా మార్చేందుకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ వీర రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళా శిశు దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం మాదకద్రవ్యాల దుష్ఫలితాలపై ప్రభుత్వ ఐటీఐ కళాశాల విద్యార్థులు సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారులు విద్యార్థులతో సంతకాల చేయించారు.

కనీస వేతనాలు అమలు చేయాలి


ధర్నా చేస్తున్న నాయకులు, కార్మికులు

కొండాపూర్(సంగారెడ్డి): గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అందజేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గ్రామ పంచాయతీ కార్మికులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేసి కారోబార్లకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య, సహాయ కార్యదర్శి యాదగిరి ఏఐటీయూసీ నాయకులు వెంకటరాజ్యం, కార్మికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల ఇంటింటి ప్రచారం

జిన్నారం(పటాన్‌చెరు): మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిన్నారంలో స్థానిక బీజేపీ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదేళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రతాప్‌రెడ్డి, రాజిరెడ్డి, నర్సింగ్‌రావు, రాజిరెడ్డి, జగన్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ అధికారి జిల్లా ప్రతినిధి సుధీర్‌కుమార్, ఇన్‌చార్జి మల్లికార్జున్ పాటిల్ ఆధ్వర్యంలో సోమవారం ఝరాసంగంతో పాటు వనంపల్లి, భోజ్యానాయక్‌తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు అనితస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు శోభారాణి, బీజేవైఎం మండల అధ్యక్షుడు విశ్వనాథం, నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి


కోహీర్: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కల్హేర్(నారాయణఖేడ్): పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని రిటైర్డు ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు పర్వయ్య, అసోసియేట్ అధ్యక్షుడు జనార్దన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ ఉమర్ పాషాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శి విఠల్‌గౌడ్, కోశాధికారి రాములు, సంఘం నాయకులు విజయ పాల్గొన్నారు.

కోహీర్(జహీరాబాద్): పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల పెన్షనర్ల సంఘం నాయకులు తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాపిరెడ్డి, రత్నయ్య, బస్వరాజ్, బసప్ప పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు చేయడంతో పాటు పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జనార్దన్, ఉపాధ్యక్షులు అజీం, నాయకులు చంద్రశేఖర్, బాగారెడ్డి, మహబూబ్ ఘూరి, నర్సింలు, శివాజీ, సత్యానందం, రాచయ్యస్వామి, వాహీద్ పాల్గొన్నారు.

26జడ్‌హెచ్‌ఆర్05: జహీరాబాద్ టౌన్: వినతిపత్రం అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

నారాయణఖేడ్: రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఖేడ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో డీఏవో సతీష్, తహశీల్దార్ మురళీధర్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పీఏ మిస్కీన్‌లకు వినతిపత్రాలు అందజేశారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఇన్‌చార్జి అధ్యక్షులు ముత్యాల కిష్టయ్య, బాధ్యులు నర్సింహులు, వీరయ్య, వెంకటేశం, సయ్యద్ మోహియొద్దీన్ పాల్గొన్నారు.


కల్హేర్‌లో..

కొండాపూర్(సంగారెడ్డి): రిటైర్ట్ ఉద్యోగులకు ఒకటో పీఆర్సీ ప్రకారం పెన్షనర్‌ల మూల వేతనం నుంచి ఒక శాతం వినహాయించి పూర్తి స్థాయిలో ఈహెచ్‌ఎస్ అమలు చేయాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల మండల కార్యదర్శి మల్లేశం, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

పుల్‌కల్(అందోల్): ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పెన్షనర్‌ల సంఘం మండల అధ్యక్షుడు అంజయ్య, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పెన్షన్‌దారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శంకరంగౌడ్, ప్రధాన కార్యదర్శి రాములు అన్నారు. సోమవారం రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఉప తహసీల్దార్ విశ్వేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు తడక నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్


చెక్కులను అందజేస్తున్న నాయకులు

రాయికోడ్(అందోల్): పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్ అని జెడ్పీటీసీ మల్లికార్జున్‌పాటిల్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బసవరాజ్ పాటిల్ అన్నారు. రాయికోడ్ మండల పరిధిలోని సంగాపూర్, శంశోద్దీన్‌పూర్, పాంపాడ్, కుసునూర్, యూసుఫ్‌పూర్, ఇందూర్, జంమ్గి గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్దిదారులకు రూ.2,45,500 విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ విఠల్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎఫ్ మండల నాయకులు శంకర్, అశోక్, నారాయణ, నాగుపాటిల్ పాల్గొన్నారు.

◆ ఇంటింటి ఓటరు సర్వే

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని గడ్డపోతారం గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం తహశీల్దార్ ఆదేశాల మేరకు వీఆర్‌ఎస్ మాణిక్యం 55వ పోలింగ్‌బూత్‌లో ఇంటింటి ఓటరు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్‌ఎస్ మాట్లాడుతూ సర్వే అనంతరం రిపోర్టులను త్వరలోనే తహశీల్దార్‌కు అందజేస్తామని తెలిపారు.

◆ దరఖాస్తుదారుల వివరాలు సేకరణ

ఝరాసంగం(జహీరాబాద్): ప్రభుత్వం బీసీలలో 14 కులాలకు అందజేస్తున్న రూ.లక్ష రుణంపై సోమవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి దరఖాస్తుదారుల వివరాలను సేకరించారు. అదేవిధంగా దరఖాస్తు చేసుకున్న వారి కులవృత్తులకు అణుగుణంగా వారు నిర్వహిస్తున్న వృత్తులు, పనిముట్లను పరిశీలించారు.

◆ ఆధ్యాత్మికతతోనే ముక్తి మార్గం

పుల్‌కల్(అందోల్): ఆధ్యాత్మికతతోనే గిరిజనులకు మూర్తి మార్గం కలుగుతుందని గిరిజనుల ఆరాధ్య దైవం, పొరాదేవి ఆలయ పీఠాధిపథి బాబూసింగ్ మహారాజ్ అన్నారు. మండల పరిధిలోని గొంగ్లూర్ గిరిజన తండాలో సోమవారం భవానిమాత 27వ వార్షిక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాబూసింగ్ హాజరై ఆధ్యాత్మిక బోధనలు చేశారు. కార్యక్రమంలో సీడీసీ డైరెక్టర్ జైపాల్‌నాయక్, తండా సర్పంచ్ వాలి, గిరిజన నాయకులు చంద్రకాంత్, తుకారం, సురేందర్ పాల్గొన్నారు.

◆ ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

జహీరాబాద్ టౌన్: ఏబీవీపీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు జహీరాబాద్‌లో సోమవారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, ప్రవీణ్, ప్రసాద్ తదితరులు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను మూసివేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను నీరుగారుస్తోందన్నారు. ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నా పట్టించుకోవడంలేదని వాపోయారు. ఫీజులను నియంత్రించి మౌలిక వసతులను కల్పించాలని కోరారు.

◆ సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఝరాసంగం(జహీరాబాద్): మండల పరిధిలోని చీల్కపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ ఇందిరమ్మ సత్యనారాయణరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రూ.20లక్షలు ఎస్‌డీఎఫ్ నిధులతో పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

◆ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

హత్నూర (సంగారెడ్డి): ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బుచ్చేంద్ర మాదిగ అన్నారు. సోమవారం సీఎం కేసీఆర్ మహారాష్ట్ర వెళ్తున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బుచ్చేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో బాలురకు, బాలికలకు ప్రత్యేక గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు. అనాథలకు విద్యా ఉద్యోగాల్లో 5శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.